# మొదటిరాత్రి

శ్రీ తిరుపతి భావనారాయణ

ఆరోజు ప్రొద్దుటనుండి నాకు భోజనము పెట్టలేదు. ఆకలయిందని గోలచేసినప్పుడల్లా ఏదో ఫలహార మిస్తుండేవారు. పగలు పదిగంటలనుంచి ఏవో ధూమ హోమాలు సాగించారు. పల్నాటి ముతకధోవతి ఒకటి 8 మూళ్ళది కట్టించారు. లోపల చొక్కా కూడ ఇద్దరుదే. పైగా ఒకటి అదేరకపుకోటు తొడిగారు.

యాగమండపందగ్గర నాసగాన్ని నన్ను కూర్చోబెట్టారు. మావూరివాడే ఒకబ్రాహ్మణ్ణి పౌరోహితుడుగావుంచారు. ఆయన ఎప్పుడు తననుగూర్చి ఏదో ఆపనసలొచ్చనీ, ఆమంత్రాలొచ్చనీ, గృహప్రవేశము నుండి మృత్యుప్రవేశంవరకు సక్రమంగా శాస్త్రయుక్తంగా జరిపించగల నని ఎప్పుడూ ప్రగల్భాలు కొడుతూ వుంటాడు.

ఆయనగారు మంత్రపఠనసాగించాడు. ఆ ఘోర నిగమసందేశాన్ని అర్థరహితంగా, అపస్వరయుక్త సహితంగా గంగాప్రవాహంలాగు ప్రవహింపజేస్తూ, తన నోటితుంపురులను సభాసదులందరిమీద పన్నీటి జల్లులాగా విరజిమ్ముతూ అదీ, ఇవీ అంటూ తర్జనభర్జన చేస్తున్నాడు.

ఈ జాతరంతా జూచి నాకు లేచిపోవాలనిపించింది. కాని నాసగాన్ని జూచి శాంతపడవలసి వచ్చింది. హోమగుండం కానదహన జ్వాలలాగా మండుతూవుంది. దానిలోనుంచి రైలు ఇంజనుకంటె మహాఘోరంగా ధూమం వస్తోంది. కళ్లు ఎఱ్ఱబడినాయి. నీళ్లు కారుతూవుంటే ముఖము చాటున బెట్టి తుడుచుకుంటున్నాము. ఇంత కార్యనిమగ్నంలో యుండికూడ శాస్త్రిల్లుగారు నశ్వారాధన మరచిపోవడంలేదు. ఇప్పుడు సంకల్పించిన మహాయుగంలో మొదటిభాగం పూర్తయిందనీ, రెండవభాగం రాత్రి తొమ్మిదిగంటలనుంచీ మొదలవుతుందని శాస్త్రిల్లుగారు విన్నవించారు.

అప్పుడు అందరిని భోజనాలకు లెమ్మన్నారు. నాకుకూడా వేరేగదిలో భోజనం పెట్టారు. కాని ఆవేళ తప్పిన భోజనం నాకేమి సహించలేదు. నాలుగు మెతుకులు మ్రింగి నాగదిలోకెళ్లాను. అద్దంలో ముఖం చూచాను. కాని చాలవికారంగా కల్లు త్రాగిన వాడి మాదిరిగా కళ్లు ఎఱ్ఱగా వున్నాయి.

ఏమిటీ వెధవాచారాలని.....కాస్త మనస్సులోఅనుకుని, వుత్సాహంతో ఆలోచనా నిమగ్నతలో యుండేటప్పటికల్లా ప్రొద్దుకూకింది.

గర్భాధానముహూర్తం రాత్రి పండ్రెండు గంటలకట. అందుచేత శాస్త్రిలుగారు రెండోభాగం పూర్తిచేయడానికని తొమ్మిదిగంటలకు ప్రారంభించి కొద్దిగా రెండుగంటలలో తన వాగ్ధాటిచూపించి తన సంభావన సక్రమంగా రివాజు ప్రకారం తీసుకొని పూర్తయిందనిపించాడు. అది పూర్తయేటప్పటికల్లా ఆడంగులు బయలుదేరి తలుపుదగ్గర పాటలని పేరులు చెప్పాలని చాలా ఆలస్యం చేసారు.

పెళ్ళయి నాలుగేళ్ళయిందనీ యిప్పుడు మరల పాన్పేయాలని, ఇక రేపటినుండి మిమ్మల్ని పలకరించబోయామా అంటూ బలవంతపెట్టారు ముత్తయిదులు. కాని యిష్టం లేకపోయినా తప్పనిసరిగా కూర్చున్నాము. బంతులాటల్లో, తాంబూలాలు నమలటంలో కాలం అతివేగంగా పరుగెత్తుతోంది. గడియారం రెండయింది.

ఓ ముసలావిడి నాభార్య శాంతను పడకటింటి పందిరిమంచముమీద పడుకోబెట్టి వచ్చింది. ఇక... నేను ప్రవేశం. నేను వెళ్లేటప్పటికల్లా శాంతలేచి గోడమూల నించుంది. తలుపుగడి ఎవరెయ్యాలా అని నాకు ఆలోచన పుట్టింది. కాని నేనుమాత్రం వేయకూడదని నిశ్చయించుకున్నా. నేను మాత్రం దర్జాగా మంచమీద పడుకున్నా. అయిదు నిముసాలయిన తర్వాత ఇందాకటి ముసలమ్మ తలుపు గెడి వేయమ్మా అని అన్నది. అన్న మరోపదినిముసాలకు తలుపుగెడి వేయడం వినబడింది.

అది గర్భాదానపురాత్రిఅవడంచేత ఎంత బడలికగావున్న నిద్రమాత్రం స్తంభించుకుపోయింది.

(మిగత 17-వ పేజీలో)

ఆపిల్ల మనస్సు పాడైపోయింది. అయ్యో! తెలివి తక్కువదాన్ని ఎంతపనిచేశాను" అనుకుంది. ఇద్దరికీ సుఖంలేకపోయింది. చాలారోజులదాకా ఎవరి మొహాన యింత నవ్వయినా తోచలేదు.

ఒకనాడు ఆపెట్టెలోంచి "పెంకిపిల్లా! మూత తియ్యి"అని వినిపించింది. ఇద్దరూ తెల్లబోయారు. మళ్లీ వినిపించింది. ఎంతో మధురంగా ఉంది కంఠస్వరం.

"అమ్మో!" అన్నారు.

"భయంలేదు. తియ్యి అమ్మా"అని వినిపించింది.

ఆమాటలు అమృతంలా హాయినిచ్చేయి అబ్బాయికీ అమ్మాయికీని.

మూత తెరిచారు. ఓ చక్కనిచుక్క బయటికొచ్చింది. ఆపిల్లకు రెక్కలున్నాయి.

"దేవతవా నువ్వు? నీపేరు చెప్పవూ?" అని అడిగారు.

"నా పేరు ఆశ. మీకు సౌఖ్యాన్ని యివ్వడానికి వచ్చాను. మీకే కాదు అందరికీని" అంది. ఆ అబ్బాయి ఫాలభాగాన వ్రేళ్లతో తాకింది. అతనిబాధ మాయమయింది.

పెంకిపిల్లను ముద్దెట్టుకుంది. ఆపిల్ల మనస్సు ఆనందంతో నిండిపోయింది.

"మమ్మల్ని విడిచిపెట్టి వెళ్లిపోతావా?" అంది. పెంకిల్ల.

"వెళ్లను. వెళ్లినా తిరిగివస్తాను. ఎప్పుడూ చచ్చిపోయాననుకుని ఏడవకండేం" అంది. అని అంతర్థానమయింది.

ఆరోజు మొదలు అబ్బాయీ అమ్మాయి హాయిగా ఉన్నారు. ఎప్పుడే నా కష్టాలునష్టాలువచ్చినా, సంతోషంతో కలకలలాడుతూఉండే ఆశాదేవి మళ్లీ వస్తుందనేధైర్యంతో ఉండేవారు. కథ కంచికెళ్లిం౦. మనం యింటికొచ్చాం.

మళ్లీ నెల మరో కథ.

(15-వ పేజీ తరువాయి)

శాంత గడివేసి దగ్గరకు వస్తుందేమోననుకున్నా. కాని రాకుండా మరల ఆమూలకేపోయి నిలచుంది. కాని నాకేసి వాలుచూపు చూస్తోంది...నేను చూస్తున్నా. అప్రయత్నంగా ఆ సమయంలో మేము చిరునవ్వు నవ్వుకున్నట్టు నాకెప్పుడు జ్ఞప్తి వస్తోంది.

ఇంతకూ ఎవరు పలకరించాలా అని శాస్త్రరీత్యా ఎవరు పలకరించాలో నాకు తెలియదు. శాంత పలక్కుండావుండడం చూచి మగవాడే పలకరించాలేమో అనుకున్నా. ముందుగా పలకరిస్తే చులకనవుతానేమోనని భయం. అందుచేత మాట్లాడకుండా వూరుకున్నా ఆలస్యంజేస్తే తానేవస్తుందని.

శాంత నాకేసి తలవంచుకొని మంచమువైపు వస్తోంది. నాకు ఆసమయంలో సంతోషము, కోపము, వుత్సాహము, పొడసూపినాయి. నాకుడిచేయి మంచం పట్టీమీద వుంది. చేతిమీద పెద్ద నీటిబిందువులు పడినాయి. శాంత ఏడుస్తున్నట్టు గ్రహించా లేచి ఆదరించబోయాను. కొంచెము కీచుగా పొర్లి ఏడ్చింది. నాకు భయమేసింది. ఎందుకు ఏడుస్తున్నావని ప్రశ్నించా? నేనేమి జేసాను పలకరించకుండా వుండడానికి? అని పొర్లేదుఃఖంతో అంది. నాగుండె నీరైంది. పైకి మాత్రం...నీవెందుకు పలకరించలేదన్నాను. ఎక్కడైనా ఆడవాళ్ళు పలకరిస్తారా అని జవాబు. నేను చేసిన తెలివితక్కువకు లోలోపల నిందించుకుని చేసిన తప్పిదానికి కండువాతో కన్నీరుతుడుస్తూ బుజ్జగించాను. మంచము...పడుకున్నాం.

నేను ధైర్యం పురస్కరించుకుని నా ఎడమకాలు శాంత కుడికాలుమీద వేసాను. వేసానో లేదో శాంత తోసేసింది. నాలో ఏవో ఆలోచనలు అంతులేకుండా గిఱ్ఱున తిరుగుతున్నాయి. కాని మరో అయిదు నిముసాలకు కొంచెము బలంగావేసా. కాని...... లాభం లేదు.

మూడోసారి వేయబోయేటప్పటికల్లా వాకిలి దగ్గర అమ్మాయి, అమ్మాయి. అని పిలుపు. కాని శాంత పలకలేదు. నిద్రబోతున్నామేమో అనుకుని బిగ్గరగా కేకవేస్తోంది. శాంత లేచివెళ్ళింది...ఎందుకని ప్రశ్నించి కాబోలు! తెల్లవారిందమ్మా అని జవాబు........